# న్యాయ పూర్తి వివరణ

న్యాయ పరిధి : మహిళా చట్టాలు

సెక్షన్ పరిధి : గృహ హింస ( సివిల్ పరిష్కారం)

ఉప సెక్షన్ పరిధి : కుటుంబ హింస

## సంక్షిప్తంగా న్యాయ సమాచారం

కుటుంబ హింసా బాధితులైన మహిళలకు భారత శిక్షాస్మృతి కింద క్రిమినల్ పరిష్కారాలు కలవు. ఐతే నేరము జరిగిన తరవాత ఈ పరిష్కారాలు లభిస్తాయి. నేరము జరగకుండా నిరోధించుటకు సదరు మహిళకు రక్షణ కల్పించుటకు, గృహహింస నుండి రక్షణ చట్టము, 2005 కొన్ని సివిల్ పరిష్కారాలు కల్పిస్తుంది. (ఈ చట్టం ఇంకా అమలులోకి రావలసి ఉన్నది.)

## విపులంగా న్యాయ వివరాలు

ఈ చట్టము, బాధితులను నిర్వచిస్తూ చట్టపరంగా పెళ్ళి చేసుకున్న భార్యయే కాక, చట్టం గుర్తించని పెళ్ళి ద్వారా అపరాధితో ( లైంగిక సంబంధము కలిగియుండి ) కలిసి జీవిస్తున్న మహిళను కూడా చేర్చడం జరిగింది. అంతేకాదు అపరాది తల్లి, కూతురు, సోదరి, పిల్లలు, విధవరాలైన బంధువు కూడా బాధితులుగా పేర్కొనబడినది.

బాధితురాలు - అపరాదికి వ్యతిరేకముగా సాక్ష్యము ఇస్తేచాలు, కోర్టువారు అపరాధము జరిగినదని భావిస్తారు. అప్పుడు నేరం జరగలేదని రుజువు చేయల్సిన భారము అపరాధిపై ఉంటుంది. అనగా బాధితులు ప్రత్యేకంగా అపరాధాన్ని రుజువు చేయనక్కర లేదు. (సాక్ష్యం అవసరం లేదు)

ఇది పోలీసువారు వారెంటు లేకుండా అరెస్టు చేయదగిన నేరము మరియు బేయిలు సులువుగా లభించని నేరము.

బాధితురాలికి ఈ క్రింది పరిహారాలు చట్టం కల్పిస్తోంది:-

1. భర్త భార్యను ఇంటి నుండి గెంటివేయలేడు. భర్త ఇంటియందే భార్య నివసించవచ్చు.
2. ఇంటిలో కొంత భాగాన్ని భార్యకు అప్పగించవలసిందిగా కోర్టువారు భర్తను ఆదేశించవచ్చు.
3. భర్త భార్యను నిరాశ్రయురాలను చేయలేడు. అమె పని చేసే చోటుకు వెళ్ళి ఆమెను ఇబ్బంది పెట్టుటకు వీలు లేదు.
4. ఆమెను ఫోనుద్వారా, ఉత్తరాల ద్వారా మరే విధంగానైనా సందేశాలు పంపి ఇబ్బంది పెట్టుటకు వీలు లేకుండా చేయవచ్చు.
5. ప్రతినెల మనోవర్తి కట్టమని మరియు వైద్య ఖర్చులు, ఇతర నష్టపరిహారాలు కట్టమని ఆదేశించవచ్చు.
6. ఆమెకు కలిగిన మానసిక వ్యధకుగాను నష్టపరిహారము చెల్లించమని ఆదేశించవచ్చు.
7. ఏడాది వరకు జైలు శిక్ష మరియు / లేదా రూ 20,000/- వరకు జరిమానా విధించవచ్చు.

ఈ చట్టం కింద ప్రతి జిల్లాలో రక్షణాధికారులు నియమించబడతారు. వారు బాధితులకు తగిన సహాయ సహకారాలు అందించాలి.

## పరిష్కార పద్ధతి

## సెక్షన్ పేరు

సెక్షన్ 9, 14 - కుటుంబ హింస నుండి రక్షణ చట్టం, 2005.

## ఫిర్యాదు ఎవరికి ఇవ్వాలి / ఎక్కడ ఇవ్వాలి ?

సదరు బాధితురాలు లేదా ఆమె తరపున ఎవరైనా సంబంధిత మెజిస్ట్రేటుకు ఫిర్యాదు చేయవచ్చు.

## కేసు ఫైల్ చేయడం ఎలా ?

1. కోర్టువారు ఫిర్యాదు చేయబడిన 3 రోజుల్లోనే మొదటి విచారణ జరపాలి.
2. ప్రతివాదికి నోటీసు పంపబడుతుంది.
3. విచారణ సమయంలో మెజిస్ట్రేటువారు భార్యా భర్తలను కౌన్సిలింగుకు పంపించవచ్చు.
4. ఇరు పక్షాల వాదనలు విన్న తర్వాత మెజిస్ట్రేటు రక్షణ ఆర్డరును జారీ చేస్తారు.
5. ఇట్టి రక్షణ ఆర్డరు 2 ఏళ్ళ వరకు చెల్లుతుంది.
6. ప్రతి కేసును కూడా కోర్టువారు మొదటి విచారణ మొదలైన 60 రోజుల్లో పరిష్కరించాలి.

## తరువాత

1. 30 రోజుల్లో, సెషన్సు కోర్టుకు అప్పీలు చేయవచ్చు.
2. ఆపైన హైకోర్టుకు, అటుపైన సుప్రీం కోర్టుకు అప్పీలు చేయవచ్చు.

## ప్రత్యామ్నాయ పరిష్కారం

మెజిస్ట్రేటుకు ఫిర్యాదు చేసేముందు సంబంధిత జిల్లా రక్షణాధికారికి ఫిర్యాదు చేస్తే, ఆయన తగు విచారణ జరిపి,

1. బాధితురాలిని కోర్టును ఆశ్రయించమని సలహా ఇవ్వవచ్చు
2. ఏదైనా స్వచ్ఛంద సంస్థను ఆశ్రయించి, వైద్య, న్యాయ సహాయము లేదా ఆర్థిక సహాయము పొందమని సలహా ఇవ్వవచ్చు.
3. న్యాయసేవా అధికార సంస్థకు వెళ్ళమనవచ్చు.
4. తానే సామరస్య పూర్వకంగా సమస్యను పరిష్కరించవచ్చు.